بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم    وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 21.10.2016 (Telugu)**

## జమాఅత్‌నకు సుదీర్ఘ కాలము వరకు సేవలందించిన ఇద్దరు సేవకులు గౌ॥ బషీర్ అహ్మద్ రఫీఖ్ ఖాన్ సంస్థ ముబల్లిఘ్, గౌ॥ డా॥ నుస్రత్ జహాం గైనకాలజిస్టు ఫజ్లె ఉమర్ ఆసుపత్రి రబ్వా గార్ల సద్గుణముల ప్రస్తావన.

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 21.10.2016 తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన జమాఅత్ ప్రాచీన సేవకుల గురించి నేడు నేను ప్రస్తావింతును. వీరిలో ఒకరు గౌ॥ బషీర్ అహ్మద్ రఫీఖ్ ఖాన్ గారు కాగా మరొకరు ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో గైనీ విభాగములోని డా॥ నుస్రత్ జహాం గారు. ప్రపంచములోకి అడుగిడిన వ్యక్తి ఏదో ఒక రోజు ఇక్కడి నుండి వెళ్లవలసినదే. కాని అల్లాహ్ తఆలా ధార్మిక సేవ చేయు అనుగ్రహమిచ్చి, ప్రజా సేవ చేయు అనుగ్రహించినవారు అదృష్టవంతులు. బషీర్ రఫీఖ్ ఖాన్ గారు సుదీర్ఘ కాలము వరకు సంస్థ సేవకులు, సంస్థ ముబల్లిఘ్‌గా యుండిరి. అనంతరం వివిధ నిర్వహణ కార్యములలో కూడ వారిని నియమించనైనది. ఎంతో చక్కగా తమ విధులను నిర్వర్తించుచుండిరి. 11 అక్టోబర్ 2016 తేదీన సుమారు 85 సం॥ల వయసులో లండన్‌లో మృతి చెందినారు. اناللہ وانا الیہ راجعون వారు పంజాబ్ యూనివర్సిటి నుండి బి.ఏ.ఉత్తీర్ణులైనారు. తరువాత షాహిద్ పట్టా జామిఅతుల్ ముబష్షిరీన్ నుండి 1958 సం॥లో పొందినారు. వారి తల్లి పేరు ఫాతిమా బీ.బీ. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ మౌల్వీ ముహమ్మద్ ఇల్యాస్ ఖాన్ గారి ప్రథమ కూతురు. వీరి తండ్రి పేరు దానిష్మంద్ ఖాన్. వీరు సుమారు 1890 సం॥లో జన్మించియుండిరి. వారికి సత్య స్వప్నములు వచ్చేవి. బషీర్ రఫీఖ్ ఖాన్ గారు జన్మతః అహ్మదీయులు. వారి తండ్రి 1921 సం॥లో అహ్మదియ్యత్‌లో చేరిరి. ఫలితముగా గ్రామస్తులు వారిని బహిష్కరించిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి సంతానమును మొత్తం వారికి నిజమైన వారసులుగా చేయుగాక! వీరి వివాహము 1956 సం॥లో జరిగినది. వీరి సంతానములో ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు యున్నారు. 1945 సం॥లో ఖాన్ గారు తాలీముల్ ఇస్లాం స్కూల్ ఖాదియాన్‌లో చేరినారు. అప్పుడు వారి వయసు 14 సం॥లు యుండెను. అదే రోజులలో ఒక ఖుత్బాలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు అహ్మదియ్యత్ నవయువకులు జీవితమును అంకితము చేయుట గురించి పిలుపునిచ్చిరి. జుమా నమాజ్ ముగియగానే ఎందరో నవయువకులు తమ పేర్లను వ్రాసిచ్చినారు. ఆ అదృష్టవంతులైన నవయువకులలో వీరు కూడ యుండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఆదేశముతో బి.ఏ. చేసినారు. ప్రచార మైదానములో నేను నిన్ను పంపదలచుకున్నాను. కనుక అనంతరం జామిఅలో ప్రవేశము పొంది, షాహిద్ పట్టా పొందాలని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఆదేశించిరి. ప్రతి విద్యార్థి తన స్వంత గ్రంథాలయము ఏర్పాటు చేసుకోవాలని, పుస్తకములు కొనుగోలు చేసే అలవాటు కలిగియుండాలని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి.) ప్రత్యేకంగా దృష్టి సారించేవారు. కనుక ఈ విషయమును జామిఅలోని ప్రతి విద్యార్థి సదా గుర్తుంచుకోవలెను. ఇప్పుడు ప్రపంచములో లెక్కలేనన్ని జామిఅలు గలవు, జీవిత సమర్పితులు యున్నారు. వారు తమ గ్రంథాలయములను సిద్ధము చేసుకోవలెను. లండన్‌లో గత కొద్ది రోజుల క్రితం మురబ్బీలతో సమావేశము జరిగెను. జమాఅత్ గ్రంథాలయములపైనే ఆధార పడకుండా మురబ్బీలకు స్వంత గ్రంథాలయములు యుండాలని అక్కడ కూడ నేను చెప్పినాను. వారిట్లనిరి. జామిఅతుల్ ముబష్షిరీన్ విద్యాలయము నుండి షాహిద్ పట్టా తీసుకొని నేను వకాలత్ తబ్షీర్‌లో హాజరైనాను. గౌ॥ మిర్జా ముబారక్ అహ్మద్ గారు వకీలుత్తబ్షీర్‌గా యుండిరి. నన్ను హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి.) వద్దకు తీసుకెళ్లిరి. ఇతన్ని ఇంగ్లాండ్ పంపాలని వారనిరి. ఇంగ్లాండ్ పోవుటకు కూడ వకీలుత్తబ్షీర్ గారు నన్ను తన వెంట తీసుకొని పోయిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి.)తో భేటి అయిన తరువాత వివరములు వ్రాయించినారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి.) దుఆలు చేసి వీడ్కోలు పలికి ఆలింగనము చేసుకున్నారు. 1959 సం॥లో ఇంగ్లాండ్‌లో

వారిని నియమించడం జరిగినది. అక్కడికి చేరుకున్న తరువాత మస్జిద్ ఫజల్ లండన్‌లో ఉప ఇమామ్‌గా సంస్థ సేవలను ప్రారంభించినారు.

లండన్ మస్జిద్‌లో ఇమామ్‌గా యున్న గౌ॥ చౌధ్రి రహ్మత్ ఖాన్ గారు అనారోగ్యము వలన 1964 సం॥లో తిరిగి వచ్చినారు. అప్పుడు వారు మస్జిద్ ఫజల్‌లో ఇమామ్‌గా నియమితులైరి. 1960 సం॥లో బషీర్ రఫీఖ్ గారు ఒక ఒక ఆంగ్ల ద్విమాస మాసపత్రిక Muslim Herald ను ప్రారంభించినారు. ప్రారంభంలో 10 పుటలలో వెలువడేది. స్వయముగా సంపాదకులుగా సేవలందించుచు ఇతర పనులు కూడ తానే చేసేవారు. 1962 సం॥లో హజ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారి సూచన మేరకు అఖ్బారె అహ్మదియ్య పేరున 15 రోజుల పత్రికగా ముద్రించడం మొదలైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జారీ చేసిన Review of Religions నకు సంపాదకులుగా సేలందించు భాగ్యము కూడ లభించినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) 1967 సం॥ నుండి తమ ఖిలాఫత్ కాలములో ఐరోపాలో ఎనిమిది పర్యటనలు చేసినారు. వీటిలో ఏడు పర్యటనలలో మౌలానా బషీర్ రఫీఖ్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) బృందములో పాల్గొన్నారు. రెండు మార్లు పర్యటనలలో ప్రవేట్ సెక్రెటరిగా పాల్గొను అనుగ్రహము కూడ పొందినారు. 1970 సం॥లో పాకిస్తాన్ వచ్చినారు. అప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) ప్రవేట్ సెక్రెటరిగా నియమితులైరి. 1971లో మరల తిరిగి లండన్ వచ్చినారు. ఇమామ్‌గా తమ గత బాధ్యతలను మరల స్వీకరించినారు. 1976 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) వెంట ప్రవేట్ సెక్రెటరీగా అమెరికా, కెనడా పర్యటనలలో పాల్గొను అనుగ్రహము లభించినది. మే 1978 సం॥లో అంతర్జాతీయ క్రసె సలీబ్ కాన్ఫరెన్స్ లండన్‌లో జరిగినప్పుడు దానిలో పాల్గొనుటకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) వచ్చి యుండిరి. దాని ఏర్పాట్లను పూర్తి చేయుటకు ఇంగ్లాండ్ జమాఅత్ సభ్యులు, ఇంగ్లాండ్ కార్యవర్గ సంఘము, కాన్ఫరెన్స్ కమిటి రాత్రింబవళ్లు శ్రమించి, టీమ్ వర్క్‌కు ఉదాహరణగా నిలిచినారు. 1964 నుండి 70 వరకు 71 నుండి 79 వరకు ఇమామ్ మస్జిద్ లండన్‌గా యుండిరి. ముస్లిం హెరాల్డ్ వ్యవస్థాపకులు, సంపాదకులుగా 61 నుండి 79 వరకు, హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) ప్రైవేట్ సెక్రెటరీగా 70 నుండి 71 వరకు, అనంతరం నవంబర్ 85 నుండి వకీలుద్దీవాన్ తహ్‌రీకె జదీద్‌గా నియమితులై 87 వరకుండిరి. వకీలుత్తస్నీఫ్ రబ్వాగా 82 నుండి 85 వరకు, అడీషనల్ వకీలుత్తబ్షీర్ రబ్వా గా 83 నుండి 84 వరకు, వకీలుత్తస్నీఫ్ లండన్‌గా 1987 నుండి 1997, రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ సంపాదకులుగా 1983 నుండి 1985 వరకు, చైర్మన్ బోర్డ్ ఆఫ్ సాంపాదకులు రివ్యూ ఆఫ్ రిలీజియన్స్‌గా 1988 నుండి 95 వరకు సదర్ అన్జుమన్ అహ్మదియ్య పాకిస్తాన్‌లో సభ్యులుగా 1971 నుండి 1985 వరకు, ఇఫ్తా కమిటి సభ్యులుగా 1971 నుండి 1973 వరకు, ఖజా బోర్డ్ సభ్యునిగా 1984 నుండి 1987 వరకు. ఇదే విధముగా ప్రాపంచిక పదవులపై కూడ వారికి సేవలందించు అనుగ్రహము లభించినది. రోటరీ క్లబ్‌నకు సభ్యులు, ఉపాధ్యాక్షులుగా సేవలందించిన తరువాత రోటరీ క్లబ్‌నకు అధ్యక్షులుగా కూడ నియమితులైరి. 1968లో లైబేరియా దేశాధ్యక్షులు గౌ॥ టిబ్ మ్యాన్ ఆహ్వానము మేరకు వారిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించగా లైబేరియా గౌరవ చీఫ్‌గా నియమించబడిరి.

వారి కుమారుడు ఇట్లు వ్రాసినారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ సలుపేవారు. అనుక్షణం దుఆ చేసేవారు. ఎవరిని మరచి పోకూడదని పేర్లను వ్రాసుకొని దుఆ చేసేవారు. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించుగాక, వారి స్థాయిని పెంచుగాక, వారి సంతానము కూడ వినయ, విధేయతలతో జమాఅత్‌తో సంబంధము కలిగి యుండి వారి అడుగుజాడలో నడిచే అనుగ్రహమిచ్చుగాక!

ప్రస్తావించదలచిన మరొకరు గౌ॥ డా॥ నుస్రత్ జహాం మాలిక్ గారు. వీరు హజ్రత్ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కూతురు. 11 అక్టోబర్ 2016 తేదీన వీరు లండన్‌లో మృతి చెందినారు. اناللهوانااليهراجعون

15 అక్టోబర్ 1951 తేదీన వీరు కరాచీలో జన్మించినారు. డా॥ నుస్రత్ జహాం గారి తండ్రి గౌ॥ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారు కూడ సంస్థకు సుదీర్ఘ కాలము వరకు సేవలందించినారు. హజ్రత్ ఖాన్ జుల్ఫిఖార్ అలీ ఖాన్ గారి కుమారులు. యూ.పి.లో గల నజీబాబాద్ జిల్లా వీరి స్వంత ప్రాంతము. డా॥ నుస్రత్ జహాం గారి తండ్రి తరపున తాత 1900 సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ ఉత్తరము ద్వారా చేసి యుండిరి. అనంతరం 1903 సం॥లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సేవలో హాజరై భేటి అగు అనుగ్రహము కూడ పొందినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరిక మేరకు హజ్రత్ ఖాన్ జుల్ఫిఖార్ అలీ ఖాన్ గారు తన కుమారుడు మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారిని బాల్యములోనే అంకితము చేసిరి. వారు 1911 సం॥లో జన్మించినారు. డా॥ నుస్రత్ జహాం గారు పాకిస్తాన్ నుండి మొదట ఎమ్.బి.బి.ఎస్. చేసిన తరువాత యు.కె. నుండి

స్పెలైజేషన్ చేసినారు. ఎక్కడికి పోయినా రోజుకు లక్షలాది రూపాయలు సంపాదించేవారు. కాని ధర్మ సేవ కొరకు, మానత్వ సేవ కొరకు చిన్న నగరమైన రబ్వాలో వచ్చి స్థిరపడినారు. అప్పుడు ఆసుపత్రికి అవసరము కూడ యుండెను. అనంతరం జీవితమంతా నిస్వార్ధముగా ఎలా సేవలందించినారనగా గొప్ప ప్రామాణికమునకు చేరియుండిరి. 1985 సం॥లో ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో తమ సేవలను ప్రారంభించినారు. 20 ఏప్రిల్ 1985 నుండి ఇప్పటి వరకు ఈ సేవ చేయుచుండిరి. తమ చికిత్స నిమిత్తం సెలవు తీసుకొని 5 ఏప్రిల్ తేదీన ఇక్కడికి వచ్చి యుండిరి. లండన్‌లో చికిత్స జరగుచుండెను. అల్లాహ్ తఆలా కృపానుసారము చికిత్స విజయవంతమైనది. కాని తరువాత వారికి చెస్ట్ ఇన్ఫెక్షన్ సోకినది. కోలుకుంటారని సభ తరువాత అనిపించుచండెను. కాని మరల అకస్మాత్తుగా వ్యాధి తిరగబడి మృతి చెందినారు.

వారి అల్లుడు మఖ్బూల్ ముబష్షిర్ గారిట్లనిరి. అల్లాహ్ పై గట్టి నమ్మకముండెను. ప్రార్ధనను చాలా ఇష్టపడేవారు. ఖుర్ఆన్‌తో ప్రేమ యుండెను. ఖిలాఫత్‌తో దృఢమైన సంబంధముండెను. సంపూర్ణ నమ్మకముతో ఖిలాపత్ విధేయత వహించేవారు. ప్రజా సేవ, రోగి స్వస్థత, ఆరోగ్యమునకు ప్రాధాన్యతనిచ్చేవారు. చెప్పబడుచున్న ఈ విషయములకు నేను స్వతహాగా సాక్షిని. అధిక ప్రసంగం కాదు. వాస్తవానికి వారిలో ఈ విషయములుండెను. ప్రతి శస్త్ర చికిత్స కంటే ముందు దుఆ చేసేవారు. ప్రతి రోజు దానమిచ్చేవారు. రబ్వాలో గల సత్పురుషులతో తమ రోగుల స్వస్థత కొరకు దుఆ చేయాలని కోరేవారు. అనేక బీద రోగులకు తమ స్వంత డబ్బుతో లేదా తమ సమీపుల డబ్బులతో చికిత్స చేయించేవారు. జమాఅత్ ధనమును కాపాడేవారు. అతి తక్కువ ఖర్చు కావలెనని, జమాఅత్ డబ్బులోని ఒక్క రూపాయి కూడ ఖర్చు కాకూడదని అనుక్షణం ప్రయత్నించేవారు.

ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలో డా॥ నుస్రత్ మజూక గారున్నారు. వారిట్లనిరి. డా॥ నుస్రత్ జహాం గారితో నాకు 18 సం॥లతో పరిచయం యున్నది. నేను హౌజ్ జాబ్ చేయుచుండగానే ఫజ్లె ఉమర్ గైనీ విబాగములో చేరినాను. ప్రోఫెష్నల్ ట్రైనింగ్ మొత్తం నాకు వారే ఇచ్చినారు. వారొక ప్రతిభ గల ఉపధ్యాయురాలు. జీవితములోని ప్రతి విభాగములో మాకు వారితో మార్గదర్శనము లభించినది. గట్టిగా, సంపూర్ణులుగా యుండిరి. అల్లాహ్ తఆలా వారికి అసాధారణ ప్రతిభ ప్రసాదించెను. వారొక విధేయురాలు, సహానుభూతి గల కుమార్తె, దయామూర్తులైన తల్లిగా కూడ యుండిరి. క్రమ శిక్షణ గల ఉపాధ్యారాయులిగా యుండిరి. సహానుభూతి గల సోదరి, స్నేహితురాలు. వారి జీవితమంతా త్యాగము చుట్టు తిరుగును. జమాఅత్ సేవ కొరకు వారు తమ వ్యక్తి గత జీవితమును ఎన్నడో వీడినారు.

డా॥ నూరీ గారిట్లనిరి. గత తొమ్మిది సం॥ల నుండి గౌ॥ డా॥ నుస్రత్ జహాం గారితో కలిసి ఫజ్లె ఉమర్ ఆసుపత్రిలోని జుబైదా వానీ వింగ్, తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేసే అవకాశము లభించినది. నేడు చాలా తక్కువ వైద్యులలో యున్న కొన్ని లక్షణములు వారిలో యుండెను. చాలా సత్యార్యురాలు, దుఆ చేసేవారు, గొప్ప ప్రవర్తనలు గలవారు, అల్లాహ్ తఆలా భీతి గలవారు, తమ రోగుల కొరకు దుఆ చేసేవారు, ముసుగును పకడ్బందీగా పాటించేవారు, పవిత్ర ఖుర్ఆన్ విశాల విద్యగలవారు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదర్శమును పాటించే స్త్రీ గా యుండిరి. తమ వృత్తిలో చాలా నైపుణ్యరాలై యుండిరి. నూతన టెక్నాలజీ తెలిసియుండిరి. తమ విద్యను నూతన ఆశయముల మేరకు పంచెకొని పని చేసేవారు. తమ పని చేసే సందర్భమున సమయమును లెక్క చేయలేదు. అనుమతించిన వసతులతో అక్రమంగా లబ్ది పొందలేదు. విషమంగా యున్న రోగుల కొరకు తమ సెలవును త్యాగము చేసి పన్నెండు పన్నెండు గంటలు పని చేసేవారు. అహ్మదియేతరులైన రోగులు కూడ వారి వద్దకు వచ్చేవారు. వారు సవ్యముగా వినిపించినారు. ఒక సారి చిన్యోట్ అహ్మదియేతర మౌల్వీ వారి వద్దకు వచ్చిరి. అతని భార్యకు సంతానం కలగడం లేదు. వారి చికిత్సతో అల్లాహ్ తఆలా కరుణించెను. గర్భము దాల్చెను. ఇప్పుడిక ఈ మౌల్వీ 9 నెలలు నా అధీనంలో యుండునని వారికి మంచిగా ప్రచారము అందించినారు.

వారి చురుకుదనం, ముసుగు గురించి జామిఅ రబ్వా ప్రిన్సిపల్ గారైన ముబష్షిర్ అయాజ్ గారిట్లనిరి. మన ఈ వైద్యురాలు ముసుగు ధరించి కూడ సైన్యములోని యువకుల వలె పరుగెత్తుచు కనిపించేవారు. ముసుగును అడ్డంకిగా భావించేవారికి వీరు గొప్ప ఆదర్శముగా నిలిచిరి. వారి స్టాఫ్ నర్స్ ఒకరిట్లు వ్రాసిరి. వైద్యురాలు మృతి చెందినందుకు చాలా బాధ కలుగుచున్నది. వైద్యురాలు చాలా ఉత్తమ ప్రవర్తనలు గల గొప్ప వ్యక్తు. మమ్ములందరిని మంచిగా చూసుకునే వైద్యురాలు. పిల్లల వలె మమ్ములను ప్రేమించేవారు. మా అవసరాలను గుర్తించేవారు. నిరుపేద వచ్చినచో చిట్టి డబ్బులు కూడ తిరిగిచ్చేవారు, మందులు కూడ తన వద్ద నుండే ఇచ్చేవారు.

వారి ద్వారా వైద్యము చేయించుకున్న ఒక స్త్రీ రోగి ఇట్లు వ్రాసిరి. ఒక సారి నాకు చికిత్స చేయుచుండిరి, జీవిత సమర్పితుని సతీమణి అయినందున చాలా శ్రద్ధ తీసుకునేవారు. అల్ట్రాసౌండ్ చేయించవలసియుండగా తమ సహాయకురాలితో అల్ట్రాసౌండ్ చేయించి తీసుకొని రమ్మని చెప్పిరి. అప్పుడక్కడ చాలా మంది యుండిరి. ఒక్క కుర్చీ యుండగా దానిపై ఒక బీద స్త్రీ కూర్చొనియుండిరి. సహాయకురాలు వైద్యురాలు పంపిన ఈ స్త్రీని కూర్చొనబెట్టుటకు ఆ బీద స్త్రీని లేపదలచెను. కాదు ఆ కుర్చీ మీద కాక వేరే కుర్చీ మీద కూర్చొనబెట్టమని వెనుక నుండి పిలుపు వచ్చినది. చూడగా బీద వ్యాధిగ్రస్తురాలు నన్ను లేపినారనే భావించకూడదని వైద్యురాలు స్వయముగా ఒక కుర్చీ తీసుకొని వచ్చుచుండిరి. రోగులందరు సమానమే. ఆమె స్థితి చూచి ఆమెను కూర్చోబెట్టాలని భావించుచు తమ రోగిని కూడ కూర్చోబెట్టిరి.

వారి కూతురు నుద్రత్ ఆయిషా గారిట్లు తెలిపిరి. నా తల్లి ఒక ఆదర్శవంతురాలైన తల్లి, ప్రగాఢంగా ప్రేమించేవారు. నా కొరకు నా పిల్లల కొరకు చాలా దుఆలు చేసేవారు. ఎప్పుడైనా ఏదైనా కష్టము వచ్చినచో వెంటనే తల్లికి ఫోన్ చేసి నేను నిశ్చింతగా యుండేదానిని. అల్లాహ్ తఆలా కృపానుసారము తరువాత ఆ పని కూడ సులభతరమయ్యేది. నీవు కృతజ్ఞతా సజ్దా చేయుమని నాతో అనేవారు. అతిగా నిమగ్నమైయున్నను నా సంరక్షణ, శిక్షణలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించినారు. ఎంత ఉత్తేజము, ధైర్యవంతురాలనగా తల్లి, తండ్రిగా వారు నన్ను పోషించినారు. ఎప్పుడైనా వారు భావించినప్పుడు కూతురుకు సరిగ్గా సేవ చేయలేక పోయానని, పనిభారం వలన ఎక్కువ సమయం ఇవ్వలేకపోయానని అనేవారు. కాని వెంటనే మానవ సేవలో గడిపిన సమయము చాలా విలువైనదని, అల్లాహ్ తఆలా నా సంతానపు పనులను స్వయముగా తీర్చునని కూడ అనేవారు. మీ తాత రెండు విషయములను తన పిల్లలకు బోధించిరని సదా చెప్పేవారు. ఒకటి అల్లాహ్ తఆలాపై నమ్మకము, రెండవది ఖిలాఫత్‌తో సంబంధము. ఆ ఉపదేశములే నేను మీకు చేయుచున్నాను. సదా అల్లాహ్ తఆలాను నమ్ముము. ఖిలాఫత్‌తో స్వయముగా సంబంధము కలిగియుండి, తమ సంతానమును జోడించియుండవలెను. వారొకసారి ఇట్లనిరి. ఒక సారి నా కూతురు ఆలియా 15 రోజుల కొరకు రబ్వా వచ్చి యుండెను. ఆమెను కూడ తమ విభాగములో చేర్చుకొనిరి. నీ టైపింగ్ స్పీడ్ మంచిగున్నందున టైపింగ్‌లో సహాయపడమని ఆమెకు చెప్పిరి. జమాఅత్ సేవ చేయుట ఒక అనుగ్రహము కనుక నీవు ఈ అనుగ్రహము నుండి భాగము పంచుకొనుము. తమ పనిని ఎంతగా ఇష్టపడేవారనగా అనారోగ్యములోని చివరి రోజులలో కూడ ఆసుపత్రి పేరు విని వారి ముఖములో కల వచ్చేది. నిస్పృహలో కూడ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్, సామాగ్రిని దయారు చేసే కంపనీల పేర్లు చెప్పేవారు. వాటిని విని ఆంగ్ల నర్సులు ఆశ్చర్యపోయి ఏమంటున్నారని అనేవారు. అల్లాహ్ తఆలాపై గట్టి నమ్మకముండెను. వ్యాధి వలన కొన్ని రోజుల వరకు మాట్లాడలేకపోయిరి. స్పీకింగ్ వ్యాల్వ్ అమర్చిన తరువాత ఓ నా కుమార్తె! అల్లాహ్‌కే వదిలేయుము. నేను రోధించడం మొదలుపెట్టగా కనుల సంజ్ఞతో అల్లాహ్ వైపు సంజ్ఞ చేసేవారు.

అల్లాహ్ తఆలా వీరి ఈ ఏకైక కుమార్తెకు కూడ సహనము, ధైర్యము ప్రసాదించుగాక! ఆమెకు వారి తల్లి చేసిన ఉపదేశములను, వారు ఆశించిన ఆశయమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా ఈ బాలికను, ఆమె సంతానమును కూడ తన రక్షణలో వుంచుకొనుగాక! ఆమె స్థాయిని కూడ పెంచుగాక! సేవ చేయువారిని, విశ్వసనీయతతో పని చేసేవారిని, విశ్వసనీయతతో జమాఅత్‌తో ముడిపడి యుండేవారిని, ఖిలాఫత్‌నకు విధేయులుగా యుండే వైద్యులను ఫజ్లె ఉమర్ ఆసుపత్రికి ప్రసాదించుగాక! ఇప్పటికే యున్న వారిని తమ పనిలో అల్లాహ్ తఆలా మరింత పెంచుచుపోవుగాక! (ఆమీన్)

☆☆☆

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................